



మీడియాతో మాట్లాడుతున్న శేష్‌పాల్, జంగయ్య

డాటా ఎంట్రీ 90శాతం పూర్తి

» మండలాల్లో పూర్తయ్యాకే మున్సిపాలిటీలో..

తాండూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తుది దశకు చేరింది. గత నెల 25 నుంచి ఎంట్రీ చేస్తున్నారు. సాంకేతిక సమస్యలతో పెద్దేముల్, యాలాల మండలాల డాటా ఎంట్రీ ప్రక్రియను ఈ నెల 4 నుంచి తాండూరు మున్సిపాలిటీకి మార్చారు. ఈ రెండు మండలాలకు 50 కంప్యూటర్లను కేటాయించి సబ్‌కలెక్టర్ పర్యవేక్షణలో నాలుగు రోజుల్లో 90శాతం ప్రక్రియను పూర్తి చేశారు. ఈ నెల 9వ తేదీలోపు మండలాల ప్రక్రియ పూర్తయి మున్సిపాలిటీ డాటా ఎంట్రీ చేపడుతారు. బషీరాబాద్ మండలంలో 13,770 ఇండ్లకు 13,770 ఇండ్లు, తాండూరు మండలంలో 15,580 ఇండ్లకు 15,384 పూర్తి చేశారు. పెద్దేముల్‌లో 14,997 ఇండ్లకు 12,780ఇండ్లు, యాలాలలో 13,135 ఇండ్లకు 11,245 ఇండ్లు పూర్తయ్యాయి. తాండూరు మున్సిపాలిటీలో 19,654 ఇండ్లకుగాను 6220 ఇళ్ల డాటా ఎంటీ పూర్తి చేశారు.

నేటి నుంచి మున్సిపాలిటీలో..

తాండూరు మున్సిపాలిటీలో నిలిచిన డాటా ఎంట్రీ ప్రక్రియ సోమవారం నుంచి తిరిగి ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. పెద్దేముల్, యాలాల మండలాల ప్రక్రియను తాండూరులో చేపట్టడడంతో మున్సిపాలిటీ డాటా ఎంట్రీ నిలిచింది. మండలాల డాటా ఎంట్రీ పూర్తయి తిరిగి ప్రారంభం కానుంది.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జగ్యా తండాకు చెందిన ధరావత్ రంజి, ధరావత్ నందన్‌లు ఘట్‌కేసర్‌లో రేషన్‌బియ్యాన్ని తక్కువధరకు కొనుగోలు చేసి కుమ్మరిబస్తీలో డంప్ చేస్తుండగా పోలీసులు దాడిచేశారు. ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కొత్త ప్రభుత్వ ఏర్పాటై నేటికి సరిగ్గా ఏడాది దాటి రెండు రోజులైంది. ప్రభుత్వం ఏర్పాటై తక్కువ రోజులే అయినా ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులకు భారీగానే నిధులు కేటాయింపు జరిగింది. ఈ నిధులతో చాలాచోట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యేలు ప్రభుత్వం నుంచి నిధులు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వారు పదవిలోకి వచ్చి ఏడాది కాలమే కావడంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు పూర్తి కాకపోయినా.. అటువైపుగా అడుగులు మాత్రం పడ్డాయి. నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఈ సమావేశాల్లో తమ ప్రాంత సమస్యలపై గళమెత్తి వాటికి కావాల్సిన నిధులు సాధించేందుకు ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. ఈ సమావేశాల సందర్భంగా మరికొన్ని పనులకు నిధులు తెస్తారన్న ఆశతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.





పట్టాలెక్కిన అభివృద్ధి

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఉమ్మడి జిల్లాకు నిధుల వరద

- కొన్నిచోట్ల పనులు ప్రారంభం.. కొన్నిచోట్ల పూర్తి
- సీఎం సొంత నియోజకవర్గంలో మరింత చురుగ్గా..
- దామగుండంలో నేవీ రాడార్ ప్రాజెక్టు పనులు షురూ
- ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీకి అడుగులు
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి
- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- సమస్యలపై గళమెత్తేందుకు ఎమ్మెల్యేలు సిద్ధం

ఉమ్మడి జిల్లా నెట్‌వర్క్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను రాబడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు మించి అభివృద్ధి పనులకు

మిగతా 7వ పేజీలో...

ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీకి అడుగులు

కాంగ్రెస్ పభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్నందున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల మధ్య ఏర్పాటు చేయతలపెట్టిన ఫార్మాసిటీని రద్దు చేస్తామన్నది ప్రధాన అంశం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దీని స్థానంలో ఫ్యూచర్ సిటీని తెరపైకి తేవడం ఇక్కడ ప్రజల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే మీర్‌ఖాన్‌పేట్ వద్ద యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి పునాదులు వేశారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 13 నుండి మీర్‌ఖాన్‌పేట్ స్కిల్ వర్సిటీ వరకు 300 అడుగుల వెడల్పుతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనులు కూడా పూర్తయ్యాయి. కొంగరకలాన్ దగ్గర ఆగస్టు 23న కేన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అంతేగాక ఫాక్స్‌కాన్ ఎలక్ట్రానిక్స్ పనులు కూడా వేగవంతంగా నడుస్తున్నాయి.



కొడంగల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు(ఫైల్)

గురుకులాల్లోని సమస్యలు తీర్చాలి

వికారాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):గురుకులాల్లోని సమస్యలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వీటి వాటిని వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా ఇన్‌చార్జిలు శేష్‌పాల్, జంగయ్య అన్నారు. ఆదివారం వికారాబాద్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నవంబరు 30 నుంచి డిసెంబరు 8 వరకు గురుకులాల బాట కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గురుకులాల్లో పేరుకున్న సమస్యలను బీఆర్‌ఎస్‌వీ గుర్తించి నివేదిక రూపంలో ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో వేసిన కమిటీకి అందజేశామన్నారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మంచి ఆహారం లేక పుస్తకాలు, బెడ్‌షీట్స్ డ్రెస్సులు తదితర కనీస వసతుల్లేక బాధపడుతున్నారన్నారు.



ఆస్పత్రిలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ పీహెచ్‌సీ తనిఖీ

» వైద్య సిబ్బంది లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం


దోమ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య సిబ్బందిపై పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో వారిపై మండిపడ్డారు. 24 గంటలు ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఉండాల్సి ఉన్నా ఒక్కరు కూడా విధుల్లో లేకపోవడం ఏమిటని, డీఎంహెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడారు. దాదాపూర్ గ్రామానికి చెందిన కవిత అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చి ఇబ్బందులు పడుతుంటే వైద్యం చేసేందుకు సిబ్బంది లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఎమ్మెల్యే సూచించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు

దిగొచ్చిన చికెన్ ధర



- కేజీ చికెన్ రూ.185, ఒక కోడి గుడ్డు ధర రూ.7
- చికెన్ ధర తగ్గుదలకు కార్తీక మాసం ఎఫెక్ట్
- చలితో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ కేక్‌లకు పెరిగిన గుడ్డు వినియోగం



హోల్‌సేల్ గుడ్ల ధర

తేది	ఒక గుడ్డు	ట్రే ధర
08	6.2	186
03	6.15	184.5
02	6.1	183
01	6.05	181.5
30	6	180
29	5.95	178.5
28	5.9	177

రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బహిరంగ మార్కెట్‌లో కోడి గుడ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో చికెన్ ధరలు తగ్గుతూ వస్తున్నాయి. కార్తీకమాసం కావడంతో అయ్యప్ప, భవానీ దీక్షల కారణంగా మాంసాహారానికి చాలా మంది దూరంగా ఉన్నారు. దీంతో చికెన్ ధర దిగొచ్చింది. అయితే కోడి గుడ్డు ధర మాత్రం పెరిగింది. ఒక కోడి గుడ్డు ధర హోల్‌సేల్‌గా 6.2 రూపాయలు కాగా, రిటైల్‌గా రూ.7 పలుకుతుంది. చలికాలంలో కోడిగుడ్ల ధరలు పెరగడం సాధారణమేనని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. కానీ.. క్రిస్మస్, న్యూఇయర్ కేకులకు ఇప్పటి నుంచే ఆర్డర్లు వస్తుండటం, గుడ్ల వినియోగం పెరగడంతో గుడ్డు రేటు పెరిగిందని మరి కొందరు చెబుతున్నారు.

క్రిస్మస్, న్యూ ఇయర్ కేకుల కోసం

ఈ నెలలలో క్రిస్మస్ పండగ ఉంది. ఈ వేడుకల్లో ప్రధానంగా కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకుంటారు. ఇప్పటికే జిల్లాలో ముందస్తు క్రిస్మస్

మిగతా 6వ పేజీలో...

ఉలెన్ దుస్తులకు భలే గిరాకీ

- రోజురోజుకూ పెరుగుతున్న చలి
- స్వెటర్లు, మఫ్లర్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు
- వివిధ డిజైన్లలో లభ్యం

6

కిచెన్ షెడ్డు లేక కష్టాలు

- దామర్‌చెడ్ పాఠశాలలో ఆరుబయటే వంట
- ఇబ్బంది పడుతున్న నిర్వాహకులు
- గది నిర్మించాలని వేడుకోలు

7

వాన.. హైరానా



ఘట్‌కేసర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం దోబుచులాడింది. వేకువజామున ఆకాశం మేఘావృతమై సుమారు గంటపాటు వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. కొన్ని చోట్ల ధాన్యం తడిచి ముద్దయింది. అందుబాటులో టార్పాలిన్లు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఆమనగల్లు, షాద్‌నగర్ కొనుగోలు కేంద్రాల వద్ద ఆరోబోసిన ధాన్యం వర్షానికి తడిసింది. ఘట్‌కేసర్‌లో శనివారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన భారీ వర్షం అర్ధరాత్రి 12గంటల వరకు కురిసింది. ఆదివారం ఉదయం సైతం రెండు మూడు సార్లు చిరుజల్లులు కురిశాయి. ఘట్‌కేసర్‌లోని రాయికుంట చెరువు, చెటేరుకుంటల్లో అడుగు మేర నీరు పెరిగింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ వైపు నుంచి ఎన్‌ఎఫ్‌సీనగర్ రాయికుంట చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. చాలాచోట్ల వరి పైరు కోసిన పొలాల్లో వరద నీరు నిలిచింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

తాండూరులో అత్యధికం

వికారాబాద్ జిల్లా తాండూరులో అత్యధికంగా 26.3 మిల్లీమీటర్లు, యాలాల్‌లో 31.4 మిల్లీమీటర్లు, దైల్తాబాద్‌లో 31.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుల్కచర్ల మండలం పుట్టపహాడ్‌లో 24.0 మిల్లీమీటర్లరు, బొమ్మరాస్‌పేట్‌లో 24.2 మిల్లీమీటర్లు, కొడంగల్‌లో 24.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మేడ్చల్ జిల్లా బాలానగర్, మల్కాజిగిరిలో 24.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాప్రా, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ ప్రాంఅల్లో 23.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

రజక సంఘం అభివృద్ధికి కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దలాల్ రాములు

కొడంగల్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కలిసికట్టుగా సంఘం అభివృద్ధికి కృషిచేద్దామని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దలాల్ రాములు అన్నారు. ఆదివారం కొడంగల్‌లోని మహదేవుని ఆలయ ఆవరణలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలంతో పాటుగా నిధుల విడుదలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామన్నారు. కులవృత్తి పనులకు అనువైన స్థలాల్లో దోబీఘాట్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ఐకమత్యంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో 2025 సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేద్దాం అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, తుంకిమెట్ల అంజయ్య, కొడంగల్ మండల సంఘం గౌరవాధ్యక్షులు చంద్రప్ప, పకీరప్ప, నాగప్ప, మల్కప్ప, వెంకటయ్య, ఎల్లప్ప, సుందరప్ప, నర్సమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దూసుకెళ్తున్న ప్రభుత్వం

చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

మేడ్చల్ టౌన్/ఘట్‌కేసర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం దూసుకెళ్తోందని మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చామన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. మేడ్చల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ కృషిచేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టనివారు ప్రభుత్వం పనితీరును తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కానీ తమ చిత్తశుద్ధిని ప్రజలు గుర్తించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికనర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

అలాగే ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్‌లో ఘట్‌కేసర్, మేడిపల్లి, కీసర మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే పేదలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500కే ఎల్పీజీ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పెద్దఎత్తున రుణాలందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్లు అమర్‌సింగ్, చైర్‌పర్సన్లు కొండల్‌రెడ్డి, చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఆయా మండలాల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడంలేదని
సెల్ టవరెక్కి నిరసన


ఆంజనేయులు


ఆంజనేయులును దింపే యత్నం

తాండూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తన భార్య కాపురానికి రావడం లేదని ఓ వ్యక్తి సెల్ టవరెక్కి హల్చల్ చేసిన సంఘటన పాత తాండూరులో ఆదివారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. బషీరాబాద్ మండలం దామర్‌చెడ్‌కు చెందిన ఆంజనేయులు ఆదివారం పాత తాండూరులోని సెల్ టవర్ ఎక్కి తన భార్య ఇంటికి వచ్చే వరకు టవర్ దిగ అని పైనే కూర్చున్నాడు. టవర్‌పై యువకుడి చూసి స్థానికులు 100కు సమాచారం ఇచ్చారు. చేరుకున్న పోలీసులు ఆంజనేయులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రెండు గంటల పాటు సెల్ టవర్‌పై ఉన్న ఆంజనేయులుకు సీఐ సంతోష్‌కుమార్ హామీ ఇవ్వడంతో కిందికి దిగాడు. తాను పురుగుల మందు తాగానని పోలీసులకు చెప్పడంతో వారు ఆస్పత్రికి తరలించారు. తన భార్య లక్ష్మి మూడు నాలుగు రోజుల కింద తనతో గొడవ పడి పుట్టింటికి వెళ్లిందన్నాడు. ఆమె వినకపోవడంతో ఆత్మహత్య చేసుకుందామనుకున్నానని చెప్పాడు. ఆంజనేయులు దంపతులకు ముగ్గురు పిల్లలున్నారు.

మిల్లుల్లో పేరుకుపోతున్న పత్తి నిల్వలు

- సెలవులు ప్రకటిస్తున్న మార్కెటింగ్ అధికారులు
- కొనుగోళ్ల వాయిదాలతో రైతుల ఇబ్బందులు


చేవెళ్లలోని ఓ మిల్లులో పత్తి నిల్వలు

చేవెళ్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంట చేతికొచ్చిన తర్వాత మార్కెట్‌కు తరలిద్దామంటే అధికారుల కొర్రీలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేవెళ్లలో సీసీఐ కొనుగోలు చేస్తున్న జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు పేరుకున్నాయి. దీంతో అధికారులు సెలవులు ప్రకటిస్తుండటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మద్దతు ధర క్వింటాలుకు రూ. 7,521, నుంచి 7,471 7,421 చొప్పున కొంటున్నారు. చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల రైతులు పత్తి తెస్తున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో 20వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యం ఉంది. రోజుకు 500 నుంచి 800 క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొంటోంది. ఎప్పటికప్పుడు పత్తి బేళ్లు తయారు చేస్తున్నా నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇప్పటి వరకు మొత్తం 306 మంది రైతుల నుంచి 4,500 క్వింటాళ్ల పత్తి కొన్నట్టు మార్కెటింగ్ శాఖ, సీసీఐ అధికారులు చెబుతున్నారు. బేళ్ల తయారీ అడ్డంకిగా మారుతోందన్నారు. పత్తి మిల్లుల్లో మిషనరీలో సమస్యలు, వర్షాలతో కొనుగోళ్లలో ఆలస్యం జరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. మరో మార్గం లేక కొనుగోళ్లను నిలిపివేస్తున్నారు. మూడు రోజులు కొనుగోళ్లు నిలిపేసి 7న తిరిగి ప్రారంభించారు. పత్తి రైతులకు గత నెల 29వ తేదీ వరకు చెల్లింపులు పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం మేరకు పత్తి లోడ్‌లను మాత్రమే అనుమతిస్తున్నారు. అయితే చాలా మంది రైతులు అద్దె వాహనాల్లో పత్తి తెస్తుండంతో ఆలస్యంతో అద్దె భారం వారి పడుతోంది. కాగా రైతులు సీసీఐకి పత్తి విక్రయిస్తున్న తరుణంలో మార్కెటింగ్ శాఖ అధికారులు గ్రామాల వారీగా తేదీలను ప్రకటిస్తే అదే తేదీనాడు రైతులు పత్తి తెస్తారని, పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదని రైతులు అంటున్నారు. ఇకానైనా అధికారులు స్పందించి పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని పత్తి రైతులు కోరుతున్నారు.

ఉలెన్ దుస్తులకు భలే గిరాకీ

- చలి తీవ్రతతో పెరుగుతున్న కొనుగోళ్లు
- వివిధ డిజైన్లు, సైజుల్లో లభ్యం


పరిగిలో ఉలెన్ దుస్తుల దుకాణం

పరిగి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రోజురోజుకూ చలిగాలుల తీవ్రత పెరుగుతోంది. ప్రజలు చలికి తంటాలు పడుతున్నారు. చలిని తట్టుకునేందుకు ఉలెన్ దుస్తులు, గొంగళ్లను వాడుతున్నారు. ఉలెన్ స్వెటర్లు, కుల్లలు, మఫ్లర్లు కొంటున్నారు. చలిలో వొంటికి వెచ్చదనాన్నిచ్చే ఉలెన్ దుస్తులు లేనిదే ఉదయం, సాయంత్రం జనం బయటకు రావడం లేదు. వ్యాపారులు కూడా కొత్తకొత్త డిజైన్లు, రకాల ఉలెన్ దుస్తులను అమ్మకానికి పెడుతున్నారు. పరిగి, తాండూరు, వికారాబాద్, మోమిన్‌పేట్, మర్పల్లి, ధారూర్ మార్కెట్లలో ఉలెన్ దుస్తుల అమ్మకాలు పెరిగాయి. ప్రధాన కూడళ్లలో దుకాణాలు వెలుస్తున్నాయి. ఉలెన్ దుస్తుల అమ్మకాలు పెరగడంతో వ్యాపారులు రేట్లు పెంచేస్తున్నారు. నాణ్యతను బట్టి కుల్ల రూ.150 నుంచి రూ.200 వరకు, కోట్లు(స్వెటర్లు, జెర్కిన్లు) రూ.400 నుంచి వెయ్యి వరకు అమ్ముతున్నారు. చిన్నపిల్లలు, మధ్య వయస్కులు, వృద్ధులకు వేర్వేరు డిజైన్లలో దుస్తులు అమ్ముతున్నారు. రేటును బట్టి ప్యూర్ ఉలెన్ దుస్తులు లభిస్తున్నాయి.

గొంగళ్లపై పెరుగుతున్న ఆసక్తి

కరుమరుగైన గొంగళ్లు మళ్లీ మార్కెట్లలో కనిపిస్తున్నాయి. ఉలెన్ దుస్తులు, గొంగళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి. 20ఏళ్ల కిందటి గొంగళ్లను జోరుగా వినియోగించేవారు. క్రమంగా వాటిని వినియోగం బాగా తగ్గింది. దీంతో గొంగళ్ళ నేతగాళ్ళకు ఉపాధి కూడా కష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఏడాది గొంగళ్ల కొనుగోళ్లు పెరిగాయని నేతగాళ్లే చెబుతుతున్నారు. గతంలో గొంగళ్లను పేదలు, కొన్ని వర్గాల వారే ఎక్కువగా వినియోగించేవారు. నేడు సంపన్న వర్గాల వారూ గొంగళ్లు వినియోగిస్తున్నారు. ఇదో ఫ్యాషన్‌గా మారింది. దీంతో మార్కెట్‌లో గొంగళ్లకు డిమాండ్ పెరిగింది. పరిగి, కులకచర్ల, ముజాహిద్‌పూర్, వికారాబాద్, మర్పల్లి, మోమిన్‌పేట్, తాండూరు మార్కెట్లలో ఉన్ని గొంగళ్ల అమ్మకాలు పెరిగాయి. నాణ్యతను బట్టి ఒక్కో గొంగడి రూ.1,600 నుంచి రూ.10వేల వరకు విక్రయిస్తున్నారు.

గిరాకీ బాగానే ఉంది



గతేడాది కంటే ఈ సారి ఉలెన్ దుస్తుల అమ్మకాలు పెరిగాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు వేర్వేరు డిజైన్లు, సైజుల్లో ఉలెన్ దుస్తులున్నాయి. వ్యాపారం బాగానే ఉంది. పరిగి మార్కెట్లో ఒక్క స్వెటర్ నాణ్యతను బట్టి రూ.350 నుంచి రూ.1000 వరకు అమ్ముతున్నాం. **- సూరజ్, వ్యాపారి**

ధరలు భారీగా పెరిగాయి



చలికి తట్టుకోలేక ఉలెన్ దుస్తులు కొంటున్నాం. గతేడాదితో పోలిస్తే ఈ సారి రేట్లు రెండింతలయ్యాయి. దుస్తుల వినియోగం పెరగడంతో దుకాణదారులు ధరలను పెంచేస్తున్నారు. అయినా చలి తీవ్రతతో కొనక తప్పడం లేదు. కుల్లాలు, మఫ్లర్లు, స్వెటర్లు ఎక్కువగా కొంటున్నాం. **- సత్యనారాయణరెడ్డి, కులకచర్ల**

108 అంబులెన్స్‌లో ప్రసవం


కుటుంబ సభ్యులకు శిశువును అప్పగిస్తున్న ఈఎంటీ

కేశంపేట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పురిటి నొప్పులు పడుతున్న మహిళను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రసవించింది. ఈ ఘటన దత్తాయపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. శిరీషకు తెల్లవారు జామున 3గంటలకు పురటినొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అంబులెన్స్ ఈఎంటీ సురేష్, పైలెట్ దీపక్ 10 నిమిషాల్లో గ్రామానికి చేరుకున్నారు. శిరీషను తీసుకుని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలిస్తుండా నొప్పుల అధికం కావడంతో ఈఎంటీ ప్రసవం చేశారు. శిరీష ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలను ఆసుపత్రికి తరలించారు. వారు క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉమ్రా యాత్రికులకు సన్మానం


ఉమ్రా యాత్ర చేసి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న యాత్రికులు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉమ్రా యాత్రకు వెళ్లొచ్చిన 50మంది ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, జీఎంఖాన్ బ్రాంచ్ మేనేజర్ ఆర్మీజాన్ వారికి స్వాగతం పలికారు. హఫీజ్ మహ్మద్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ ఉమ్రాకు వెళ్లాలంటే అదృష్టం ఉండాలన్నారు. ఉమ్రా యాత్రకు కెనడా, అమెరికా, ఇండియాల నుంచి యాత్రికులు వెళ్లి అక్కడ ప్రార్థనలు చేశారని తెలిపారు. ఆల్‌మీ జాన్ ట్రావెల్స్ ద్వారా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు ఉమ్రాకు వెళ్లేందుకు ఇష్టపడుతున్నారని తెలిపారు.

అమెజాన్‌లో రూ.2కోట్ల వార్షిక వేతనంతో ఉద్యోగం


అర్బాజ్ ఖాన్ ఖురేషి

కొడంగల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్లకు చెందిన అర్బాజ్‌ఖాన్ ఖురేషికి ప్రఖ్యాత ఐటీ కంపెనీ అమెజాన్‌లో రూ.2కోట్ల వార్షిక వేతనంతో అమెరికాలోని అప్లైడ్ సైంటిస్ట్‌గా ఉద్యోగం లభించింది. నేడు(సోమవారం) ఉద్యోగంలో చేరనున్నట్లు అర్బాజ్ కాన్ ఖురేషి తెలిపారు. 2019లో ఐఐటీ పాట్నా నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశాడు. అనంతరం బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో రెండేళ్లు పనిచేసి యూఎస్‌ఏలోని యూఎంఏఎస్‌ఎస్ నుంచి 2023లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పట్టా పొందారు. ఎంఎస్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రముఖ ఐటీ సంస్థ గూగుల్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశం దక్కింది.

కొండెక్కిన కోడిగుడ్డు

(5వ పేజీ తరువాయి)

వేడుకలు ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో కేక్‌ల వినియోగం, విక్రయాలు పెరిగాయి. కేక్‌ల తయారీలో కోడిగుడ్ల వినియోగం అధికంగా ఉంటుంది. దీంతో సహజంగానే వాటికి డిమాండ్ పెరుగుతోంది. మరోవైపు.. న్యూ ఇయర్ వేడుకల కోసం కొందరు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో బేకరీలు, మిఠాయి దుకాణదారులు కోడిగుడ్ల కొనుగోలు చేయడం అధికమైంది. ఫలితంగా మార్కెట్‌లో కోడిగుడ్లకు ధర పెరుగుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

కార్తీకం నేపథ్యంలో దిగివచ్చిన చికెన్

కార్తీక మాసం నేపథ్యంలో చికెన్ ధరలు తగ్గాయి. కార్తీక మాసం ప్రారంభంలో కేజీ చికెన్ ధర రూ. 230 వరకు పలికింది. ప్రజలు మాంసాహారానికి దూరంగా ఉండటంతో డిమాండ్ పడిపోయిందని, ఫలితంగా చికెన్ ధరలు దిగొచ్చాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం కేజీ చికెన్ ధర రూ. 185 గా పలుకుతుంది. మరో వైపు.. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి వరకు చికెన్ ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

గుడ్డు రూ.7కు అమ్ముతున్నాం



మాకు ఒక గుడ్డు హోల్‌సేల్‌గా 6.2 రూపాయలు, ట్రే ధర 186 రూపాయలు పడుతుంది. ఒక గుడ్డు రూ.7 అమ్ముతున్నాం. ఒకేసారి ట్రే కావాలంటే రూ.200 వరకు ఇస్తున్నాం. ఈ నెలలో గుడ్డు ధర పెరిగింది. చలి కాలంలో గుడ్ల ధరలు పెరుగుతుంటాయి. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా వీటి వినియోగం మరింత పెరిగింది. **- కరుణాకర్‌చారి, కిరాణా షాపు యజమాని, షాబాద్**

కార్తీకమాసం ఎఫెక్ట్‌తో చికెన్ ధర తగ్గింది



కార్తీక మాసం ప్రారంభానికి ముందు కిలో చికెన్ ధర రూ240 ఉండేది. కార్తీమాసం ఆరంభం కాగానే చికెన్ ధర తగ్గుతూ వస్తుంది. ప్రస్తుతం కిలో చికెన్ రూ.185కు అమ్ముతున్నారు. శుభకార్యాలు ఉన్నప్పటికీ ధర పెరగలేదు. **- ఇస్మాయిల్, శంకర్‌పల్లి**

ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములిచ్చేందుకు రైతుల అంగీకారం


భూములిచ్చేందుకు అంగీకార పత్రాలు అందజేస్తున్న రైతులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దుద్యాల మండల పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములిచ్చేందుకు రైతులు ముందుకొచ్చారు. హకీంపేట్‌కు చెందిన 73మంది రైతులు 146ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించారని దుద్యాల తహసీల్దార్ కిషన్ ఆదివారం తెలిపారు. మిగతా వారు కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. గ్రామంలో 360 ఎకరాల అసైన్డ్, 145ఎకరాల పట్టా భూముల సేకరణకు ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. భూములిచ్చేందుకు ముందుకు వచ్చిన వారందరూ అసైన్డ్ రైతులే అని అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా లగచర్ల, హకీంపేట్, పోలెపల్లి, ఆర్‌బీ తండా, పులిచర్లకుంట తండాల్లో ప్రభుత్వం 1,178 ఎకరాల భూములను ఇండస్ట్రియల్ కారిడార్‌కు కోసం సేకరించనున్నట్లు సమాచారం.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

ఆమనగల్లు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రతిపక్షాల విమర్శలు, ఆరోపణలను సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన వస్పుల శ్రీకాంత్ ఆదివారం హైదరాబాద్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీలోకి యువత వచ్చేలా ప్రోత్సహించాలని, స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు.

పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలి




కొడంగల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. హైదరాబాద్‌లోని కాచిగూడలో ఆదివారం జరిగిన 78వ ఎస్టీయూ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలని కోరారు. అదే విధంగా సమగ్రశిక్ష, కేజీబీవీ ఉద్యోగుల డిమాండ్‌ను నెరవేర్చాలన్నారు.


చలో ఇబ్రహీంపట్నం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

రేపు చలో ఇబ్రహీంపట్నం

యాచారం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నంలోని శాస్త్రా గార్డెన్‌లో ఈ నెల 10న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివారం యాచారంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు చలో ఇబ్రహీంపట్నం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. దళిత వర్గీకరణ సాధించేదాక శాంతియుత పోరాటం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు శివచరణ్, మస్కు అబ్బయ్య అన్నారు. మాల్‌లోనూ ఎమ్మార్పీఎస్ నాయకులు వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమాల్లో నాయకులు జహంగీర్, బోడ ముత్యాలు, శివ, పోచయ్య, శేఖర్, రమేష్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు


స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జగదీశ్వర్

మర్పల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పార్టీలో యువత ఆసక్తిగా చేరేలా అవగాహన కల్పించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో 723ఓట్లతో గెలిచిన మండల అధ్యక్షుడు జగదీశ్వర్ స్పీకర్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పీకర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రఫియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



రిలే నిరాహార దీక్షలో కూర్చున్న మహిళలతో ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):ఘట్‌కేసర్‌లో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలేనిరాహార దీక్షాశిబిరాన్ని ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సందర్శించారు. అసంపూర్తిగా ఉన్న ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణ పనులను చేపట్టాలని వారం రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. 17సంవత్సరాలుగా వంతెన పనులు పూర్తికాక నిత్యం ప్రజలు అటుఇటూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందలు పడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు. ఘట్‌కేసర్‌కు ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్ రెడ్డి వచ్చారనే విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.

కిచెన్ షెడ్ లేక కష్టాలు

దామర్‌చెడ్ పాఠశాలలో ఆరుబయటే వంట



దామర్‌చెడ్‌లో పాఠశాలలో చెట్టు కింద వంట చేస్తున్న మహిళలు

బషీరాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దామర్‌చెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వంటగది లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్కూళ్లలో 300మంది విద్యార్థులు ఉండగా వీరికి మధ్యాహ్న భోజనం వండేందుకు కిచెన్‌షెడ్ లేక చెట్లకింద వండుతున్నారు. గాలికి ఆకులు, చిన్నచిన్న కొమ్మలు, ఇసుక వంటలో పడుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంట గది లేక వంట సామగ్రికి రక్షణ లేకుండా పోయిందని, ఆరుబయట వంటతో పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదని వంట మహిళలు అంటున్నారు. వంట గది ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేదని మహిళలు వాపోతున్నారు.ఉన్నతాధికారకులు స్పందించి వంటగది నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శ్రీనివాస్ స్వామీజీకి డాక్టరేట్



అయోధ్యలో డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్ స్వామిజీ

బషీరాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఎక్మాయికి చెందిన శ్రీరాయ భక్తుడు చాకలి శ్రీనివాస్‌స్వామీజీ డాక్టరేట్ పట్టా పొందారు. యోగా సంస్కృతం యూనివర్సిటీ ఫ్లోరిడా సిటీ(యూఎస్‌ఏ) ఆధ్వర్యంలో అయోధ్యలోని దామ్‌లో కార్యక్రమం నిర్వహించగా తెలంగాణ నుంచి గౌరవ పట్టాను ఆయన అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం వెల్లడించారు. సమాజసేవ, ధర్మరక్షణ, పేదల సంక్షేమానికి పాటుపడినసేవకులకు ఈ అవార్డును ఫ్లోరిడా యూనివర్సిటీ యేటా ఇస్తోందన్నారు. కర్ణాటక సరిహద్దు ఎక్మాయికి చెందిన ఆధ్యాత్మిక గురువు బాలప్పస్వామీజీ పెద్ద కుమారుడైన శ్రీనివాస్ స్వామీజీ వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కరోనా సమయంలో వైరస్ సోకిన వారికి ఆశ్రమంలో చోటు కల్పించి సేవాలందించారు. తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ఆశ్రమం (మఠం)లో 25ఏళ్లుగా యేటా వైభవోపేతంగా సీతరాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, పేదల పెళ్లిళ్లకు వసతి, సౌకర్యాలు, రోజూ అన్నదానం వంటివి కొనసాగిస్తున్నారు.

తీగాపూర్‌లో ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు



ముస్తాబైన సీతారామచంద్ర పంచముఖి ఆంజనేయస్వామి ఆలయం

కొత్తూర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధి తీగాపూర్‌లో నిర్మించిన సీతారామచంద్ర పంచముఖి అంజనేయస్వామి ఆలయం ప్రారంభానికి ముస్తాబైంది. ఈ నెల 8 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించే ప్రతిష్ఠా కార్యక్రమాలకు అదివారం రాత్రి అర్చకులు ప్రారంభం పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు. మూడు రోజులు త్రయాహ్నిక దీక్షతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నూతన ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

ప్రజాపాలనలో అందరూ సుభిక్షంగా ఉండాలి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

వికారాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆలంపల్లిలో ఆదివారం క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో వికారాబాద్ ప్రాంతం చాలా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని తెలిపారు. విద్య ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామస్వామి, కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, క్రాంతి యువజన సంఘం అధ్యక్షుడు నాగేశ్, నాగరాజు, తలారి శ్రీనివాస్, గోపాల్, యాదయ్య, మహేందర్, అంజయ్య, టి.భాస్కర్, జ్ఞానేశ్వర్, ప్రసాద్, వినయ్, రాజు పాల్గొన్నారు.



నిర్మాణ దశలోనే నిలిచిన ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయ భవనం



కొంగరకలాన్ వద్ద కేన్స్ ఎలక్ట్రానిక్స్‌ను ప్రారంభిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్‌బాబు.. ఫొటోలో కేన్స్ ప్రతినిధులు(ఫైల్)

పట్టాలెక్కిన అభివృద్ధి

(5వ పేజీ తరువాయి)

శ్రీకారం చుట్టారు. విడతల వారీగా రూ.1,200 కోట్ల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. అందులో ప్రధానంగా కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రూ.2,945.5 కోట్లు, పశు వైద్య కళాశాలకు రూ.360 కోట్లు, ప్రధాన రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.344.5 కోట్లు, ఆర్ అండ్‌బీ అతిథి గృహాలకు రూ.6.8 కోట్లు, ప్రభుత్వాసుపత్రి, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలలకు రూ.224.5 కోట్లు ఇతర పనులకు రూ.213.2 కోట్లు, సమీకృత గురుకుల పాఠశాలలకు రూ.150 కోట్లు, ఇంజనీరింగ్ కళాశాలకు రూ.30 కోట్లు, కోస్గి మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11 కోట్లు, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలకు రూ.7.13 కోట్లు, కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.45 కోట్లు, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.18.50 కోట్లు, హరే రామ, హరే కృష్ణ ట్రస్టు అల్పాహారం కిచెన్ షెడ్డు, మూడు నూతన మండలాల కాంప్లెక్స్‌లు, పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ భవనాలు రూ.76 కోట్లకుపైగా నిధులు, కడా పరిధిలోని ఇతరాత్ర అభివృద్ధి పనులకు రూ.400 కోట్లు మంజూరుతో పనులు ప్రారంభమయ్యాయి.

వికారాబాద్ నియోజకవర్గంలో

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంవత్సరం కాలంలో అనంతగిరి అభివృద్ధిపై ప్రసాద్‌కుమార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పర్యాటకంగా అభివృద్ధి పరిచే చర్యలతో పాటు అర్బన్ పార్క్ అభివృద్ధి పనులకు 15 రోజుల క్రితం శంకుస్థాపన చేశారు. అనంతగిరి కోసం ఇదివరకు రూ.200 కోట్లు మంజూరవగా, ఇటీవల అదనంగా మరో రూ. 75కోట్లు మంజూరయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గ రోడ్ల కోసం రూ. 60కోట్లు మంజూరయ్యాయి. ఆయా మండలాల నుంచి జిల్లా కేంద్రానికి రవాణా సదుపాయం కల్పించే విధంగా రోడ్లను అభివృద్ధి పరిచే చర్యలు చేపడుతున్నారు.

మహేశ్వరంలో..



మహేశ్వరంలో ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి(ఫైల్)

అమెజాన్ ఆర్థిక సహాయంతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చి దిద్ది ప్రజలకు ఇచ్చిన హామీని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిలబెట్టుకున్నారు. సంవత్సరం క్రితం ఎన్నికల ప్రచారంలో భాగంగా సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరంలో గ్రామీణ క్రీడాకారుల కోసం మినీ స్టేడియం, ప్రజల రవాణా సౌలభ్యం కోసం శంషాబాద్ నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు మార్గం, ప్రజారోగ్యం కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానంటూ హామీలిచ్చారు. కాగా మినిస్టేడియం నిర్మాణం, మెట్రోరైలు మార్గం హామీలుగానే మిగిలాయి.

పరిగి నియోజకవర్గంలో..



పరిగిలో రూ.16 కోట్లతో నీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఫైల్

పరిగిలో మంచినీటి సమస్య పరిష్కారానికి అమృత్-2కింత రూ.16 కోట్లతో ట్యాంకుల నిర్మాణాలు,పైపులైన్ నిర్మాణాల కోసం ఇటివలే శంకుస్థాపన చేశారు. పరిగి మునిసిపాలిటికి ఆగిపోయిన రూ.25 కోట్ల నిధులను తీసుకు రాగలిగారు. పరిగి మండలం జాఫర్‌పల్లిలో అర్బన్‌పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మెయిన్ రోడ్ల నుంచి లింక్‌రోడ్లకు తారు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

తాండూరులో..

తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముందంజలో ఉన్నారు. పారిశ్రామిక వాడ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, లింకు రోడ్లు, రోడ్ల అభివృద్ధి, మార్కెట్ యార్డు విస్తరణకు, ట్రామాకేర్ సెంటర్ వంటి వాటిపై హామీలు ఇచ్చారు. అందులో విద్యాపరంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ. 150కోట్లు మంజూరు చేయించారు. తాండూరు - వికారాబాద్ రోడ్డు డబుల్ రోడ్డుగా మార్చేందుకు రూ. 101 కోట్లు, నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 227.8 కోట్లు, బషీరాబాద్ - కరన్‌కోట్ రోడ్డుకు రూ. 30కోట్లు, 4 కిలోమీటర్ల జాతీయ రహదారికి రూ. 35కోట్లు మంజూరు చేయించారు. వైద్య పరంగా మండల స్థాయి ఆస్పత్రి నుంచి సిహెచ్‌సిగా బషీరాబాద్ ఆస్పత్రి మార్పు, పరిపాలన పరంగా ఆర్డీఓ స్థాయి నుంచి సబ్ కలెక్టర్ స్థాయిగా అప్‌గ్రేడ్ చేఇంచారు. తాండూరు మున్సిపాలిటీలో మంచి నీటి ఎద్దడి తీర్చేందుకు రూ. 34 కోట్లు మంజూఱ చేయించారు. ఇంకా కొన్ని పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

చేవెళ్లలో..

త్వరలోనే హైదరాబాద్- బీజాపూర్ హైవేకు మోక్షం కలగనుంది. ఇటీవలే చేవెళ్ల మండలం ఆలూరు వద్ద లారీ కూరగాయలు అమ్ముకునే రైతులపై నుంచి వెళ్లడంతో నలుగురు దుర్మరణం చెందటంతో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు అధికారులు స్పందించారు. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ తదితర మండలాల్లో పలు సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులు నత్తనడక సాగుతున్నాయి.

షాద్‌నగర్‌లో..

ఎన్నికలకు ముందు షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన హామీల్లో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం మినహా ఇతర హామీలు అమలవుతున్నాయి. ఏడాది కాలంలో నియోజకవర్గాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.733.67 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు, షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలిపూర్ చౌరస్తా వరకు పాత జాతీయ రహదారి నిర్మాణం పూర్తయింది. అసంపూర్తిగా ఉన్న 100 పడకల ఆస్పత్రికి నిధులు కేటాయించారు. ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.9.50 కోట్లు, ఎంఎంజీఆర్‌ఈఎస్ నిధులు రూ.8.17 కోట్లు మంజూరయ్యాయి. మున్సిపల్ స్టేడియానికి రూ.2.75 కోట్లు, కొందుర్గు మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరయ్యాయి. షాద్‌నగర్‌లో 100పడకల ఆస్పత్రి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనంగా రూ.70 లక్షలు మంజూరు చేసింది. మూడు నెలల్లో ఆస్పత్రి అందుబాటులోకి రానుంది.

కల్వకుర్తిలో నిధులు మంజూరు

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ఏడాది కాలంలో అభివృద్ధి పనులకు రూ.300 కోట్లు మంజూరు చేయించారు. ఆరు బీటీ రోడ్ల నిర్మాణానికి 204 కోట్ల నిధులు కేటాయించారు. మాడుగుల మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి, వివిధ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు నిధులు రప్పించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ82 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రూ.17కోట్లు పరిహారం మంజూరు చేయించారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కొన్నింటిని ఇంకా పూర్తి చేయించాల్సి ఉంది.

ఇబ్రహీంపట్నంలో..



నియోజకవర్గంలో కొన్ని అభివృద్ధి పనులు జరుగుతుండగా, గత ఎన్నికల్లో ఇక్కడి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇచ్చిన హామీలు కొన్ని ఇంకా ఆచరణకు దాల్చలేదు. నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై శేరిగూడ వద్ద ఓ వైపున అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించడంతో ప్రయాణానికి మార్గం సుగమమైంది. కాగా మరో వైపు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. వనస్థలిపురంపై కాలనీల నుండి అబ్దుల్లాపూర్‌మెట్ పరిధి పసుమాముల రాయిన్ చెరువులో వదిలిన మురుగునీటిని పైప్‌లైన్ ద్వారా ఔటర్ రింగు రోడ్డు వరకు తరలించి ఇక్కడ నాలాలో వదులుతామని ఎమ్మెల్యే రంగారెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదు. నిధులు లేక మధ్యలోనే ఆగిపోయిన ఇబ్రహీంపట్నం తహసీల్దారు కార్యాలయ భవనానికి నిధులు విడుదల కాలేదు.

మేడ్చల్‌లో..

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆయన ఏడాది క్రితం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చాలా ప్రారంభం కాలేదు. కొన్ని పథకాలకు కొద్దిపాటి నిధులు వచ్చినా ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఇక్కడ ప్రధానంగా డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మల్లారెడ్డి తన సొంత డబ్బులతో అవసరమైతే తనకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీ భవనంలోనైనా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఆరేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేరలేదు. 8 ఎకరాల విశాలమైన స్థలం, ఆహ్లాదకరమైన వాతావరణంలో రాజీవ్‌రహదారికి ఆనుకుని శామీర్‌పేట నడిబొడ్డున ఉన్న బస్టాండ్ నేడు కళావిహీనంగా మారింది. మేడ్చల్ రైతుబజార్ 13 సంవత్సరాలుగా కనీసం ప్రారంభానికి నోచుకోలేదు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య కూడా ప్రజలకు శాపంగా మారింది. ఈ సమస్యలన్నింటిపై మల్లారెడ్డి దృష్టి సారించి పరిష్కరిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

నేవీ రాడార్ ప్రాజెక్టుకు అడుగులు



పూడూరులో పరిధి దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్‌కు వేసిన శిలాఫలకం

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అడవుల్లో వీఎల్‌ఎఫ్ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో అనేక అడ్డంకులు.. అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎట్టకేలకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించగలిగారు. 2010-11లోనే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు బీజం వేసినప్పటికీ 14 ఏళ్ల తర్వాత శంకుస్థాపన కావడం విశేషం. గత ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినప్పటికీ.. కొన్ని శరతుల కారణంగా జాప్యం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిగి ఎమ్మెల్యే, సీఎంపై ఒత్తిడిని పెంచి శంకుస్థాపన చేయించగలిగారు.



మీడియా సమావేశంలో మాట్లడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎంపీ అరుణమ్మ మాపై దయ చూపాలి

- చౌదరిగూడలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలి
- జిల్లేడ్ చౌదరిగూడ మండల కాంగ్రెస్ నాయకుల వినతి

చౌదరిగూడ, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ జిల్లేడ్ చౌదరిగూడ మండలంపై దయచూపి నవోదయ విద్యాలయాన్ని మం జూరు చేయించాలని మండల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు కోరారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటును స్వాగతిసున్నామన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే కొందుర్గు మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు జిల్లేడ్ చౌదరిగూడ మండలానికి ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు నిధులు మం జూరు చేశారన్నారు. మారుమూల మండలం చౌదరిగూడలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ఎంపీ డీకే.అరుణ కృషిచేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్‌నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శివ, గోపాల్, బాల్‌రాజ్, నాయకులు ఎజాజ్, సలీం, అన్వర్, వేణు, మోహన్‌కుమార్, చందునాయక్, నందు, శశధర్, అలీ, రాకేష్ పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రానున్న కాలంలో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ వసుధ భక్తి తెలిపారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఆదివారం ఫార్మసీ విద్యార్థులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వసుధభక్తి మాట్లాడుతూ ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన యప్రామాణికత, అప్‌స్కిల్లింగ్ నమోదైన ఫార్మసిస్ట్‌ల కోసం సర్టిఫికేషన్ ప్రోగ్రాం, మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు. ఫార్మసీ విభాగానికి ఎల్లప్పుడు ఆదరణ ఉంటుందన్నారు. ఫార్మసీ రంగంలో నూతన అవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని కోరారు. కార్యక్రమంలో బాబ శంకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, ఫార్మసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అనురాగ్ యూనివర్సిటీలో శిక్షణ కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థులు

ప్రపంచానికే ఆదర్శం అంబేడ్కర్



విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ప్రపంచ దేశాలకే అదర్శంగా నిలిచిన మహనీయుడని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఖుదాంద్‌పూర్‌లో ఆదివారం ప్రతిష్ఠించిన అంబేడ్కర్ విగ్రహన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ.. అంబేడ్కర్ అణగారిన వర్గాలకోసం ఎంతో కృషిచేశారన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు పేదలకు అందిననాడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లు భావించాలన్నారు. కులవివక్షను రూపుమాపాలంటే ప్రతీ ఒక్కరూ విద్య అభ్యసించాలన్నారు. చట్టానికి అంతా సమానులేనన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్, బీఎంపీ జిల్లా అధ్యక్షుడు పి.గట్యానాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటయ్య, రాజు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలి



విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగోవింద్ తండాలో ఆదివారం ఆంజనేయస్వామి, కాళికాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యమ్మ, మాజీ ఎంఈవో హరిశ్చందర్, హనుమంతు, తండావాసులు పాల్గొన్నారు.



ముందడుగు

- ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో కదలిక
- అందుబాటులోకి యాప్
- నేటి నుంచి సర్వే ప్రారంభం
- తాండూరు సెగ్మెంట్‌కు 3500 ఇళ్లు

తాండూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సొంతింటి కల నెరవేర్చుకునేందుకు పేదలు 11ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ సర్కార్ డబుల్ బెడ్‌రూంల పేరిట కాలయాపన చేస్తూ వచ్చిందే తప్పా పక్కా ఇళ్లు మంజూరు చేయలేదని ప్రజలు వాపోతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పరిపాలన పూర్తయిన సందర్భంగా ఇళ్ల మంజూరుకు ఎట్టకేలకు ముందడుగు పడింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'ఇందిరమ్మ ఇళ్లు' పథకానికి శ్రీకారం చుట్టడంతో అర్హులైన పేదల్లో ఆశలు చిగురించాయి. రాజకీయ జోక్యం, దళారుల బెడద లేకుండా అధికారులతో అర్హులను గుర్తించే ప్రక్రియకు సంబంధించి 'ఇందిరమ్మ ఇళ్లో' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈయాప్ ద్వారా అర్హులైన పేదలను నియోజకవర్గంలో గుర్తించే ప్రక్రియ ఈనెల 9నుంచి(నేడు) ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. తాండూరు నియోజకవర్గానికి ఈఏడాది 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల ఆధారంగా యాప్ సర్వే కొనసాగనుంది.

సమగ్ర వివరాల నమోదు

యాప్ ద్వారా కుటుంబ వివరాలను సమగ్రంగా నమోదు చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లకు బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెం.7కు అనుగుణంగా అర్హుల ఎంపిక ఉంటుంది. సర్వేను గెజిటెడ్ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు. అనర్హులకు ఇళ్లు మంజూరు కాకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేపడుతారు.

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం

యాప్‌లో కృత్రిమ మేధ(ఏఐ)ను వినియోగించనున్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారుడి ముఖాన్ని (ఫేషియల్ రికగ్నైజేషన్) గుర్తిస్తారు. దరఖాస్తుదారు కుటుం బం ఏదైనా మునుపటి ప్రభుత్వం పథకం కింద ఇల్లు పొందిందా? గత 20ఏళ్లల్లో పాత ఇందిరమ్మ, 2బీహెచ్‌కె పొందారా? దరఖాస్తుదారుడి ప్రస్తుత జీవన స్థితిని, క్రాస్‌చెక్ చేయడానికి ఇంటి స్వరూపాన్ని ఆర్‌సీసీ(ఏసీ షీట్) తాటి ఆకులు, ప్లాస్టిక్ షీట్ రూఫ్, రాయిబండ కప్పును గుర్తిస్తూ యాప్‌లో చిత్రాలు తీస్తారు. ఇంటిని నిర్మించే స్థలానికి భౌగోళిక అక్షాంశాలు, రేఖాంశాల వివరాలను నమోదు చేస్తారు. 360డిగ్రీల కోణంలో అనర్హులను గుర్తిస్తారు. అదే ఇంట్లో నివాసముంటున్న దరఖాస్తుదారు అర్హులు, మూడు రకాల చిత్రాలు తీయబడతాయి. ఇంటి లోపల కూడా చిత్రాలను చిత్రీకరిస్తారు. ఈ చిత్రాలకు జియో ట్యాగింగ్ చేయబడతాయి. ఆల్‌టూల్స్ సిస్టమ్‌ని ఉపయోగించి చిత్రాలు కూడా ప్రాసెస్ చేయబడతాయి.

ఇన్‌చార్జి మంత్రి ఆమోదం..

జిల్లాకు నియమించబడిన ఇన్‌చార్జి మంత్రితో ఇళ్ల మంజూరుకు ఆమోద ముద్ర వేస్తారు. నియోజకవర్గాల వారీగా ప్రతిపాదనలను తీసుకొని ఇన్‌చార్జి మంత్రికి ఆమోదమునకు పంపిస్తారు. ఆయన ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుంది.



వివాహిత జంటల సంఖ్య

సర్వేయర్ ఇంటింటికి వెళ్లి నివాసముంటున్న ప్రాంగణాన్ని లేదా దరఖాస్తుదారుడు ఉపయోగిస్తున్న సౌకర్యాలను చూస్తున్నప్పుడు ఆర్థిక స్థితిని క్షేత్ర పరిశీలన, స్థానిక విచారణ ఆధారంగా దరఖాస్తుదారుడి స్థితిని సర్వేయర్ పేర్కొంటారు. స్థిర పరిశీలన, స్థానిక విచారణ ఆధారంగా అర్హతలను గుర్తించి సిఫారసు చేస్తారు.

భూమి ఉందా..!

ఇంటి నిర్మాణానికి కావాల్సినంత స్థలం ఉందా? ప్లాట్, ఇంటి స్థలం పేర్కొన్న చిరునామా సరిగ్గా ఉందా? లేదా అన్న వివరాలను సరిపోల్చి చూస్తారు. మొదటి దశ ఇళ్ల స్థలాలు ఉన్న లబ్ధిదారులకు ఇంటి మంజూరు చేయనున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇల్లు, గుడిసె మొదలైన వాటిలో ఉండి, ప్రస్తుత నివాసానికి కూల్చివేసి ఇంటిని నిర్మించాలనుకునే దరఖాస్తులకు అనుమతించబడతాయి.

ఆర్థిక సాయం ఇలా..

100 శాతం సబ్సిడీతో ప్రతి ఇంటికి రూ.5లక్షలను అందిస్తారు. కనిష్టం 400చ. అడుగుల స్థలముండాలి. గ్రామ, వార్డు సభల లబ్ధిదారుల ఎంపిక చేస్తారు. 4దశల్లో చెల్లింపులుంటాయి. బేస్మెంట్ స్థాయిలో రూ.లక్ష, పైకప్పు స్థాయిలో రూ.లక్ష, పైకప్పు వేయబడిన దానికి రూ.2లక్షలు, పూర్తి అయిన తర్వాత రూ.లక్ష అందజేస్తారు.

ఏదైనా ధ్రువపత్రం అప్‌లోడ్ తప్పనిసరి

యాప్‌ద్వారా వివరాల సేకరణ సమయంలో తప్పనిసరిగా ఏదైనా ధ్రువపత్రం అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కుటుంబసభ్యుల పేరుతో ఉన్న పత్రాలను కూడా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి. కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న పత్రాలను కూడా పరిగణిస్తారు. డిఫారం, పట్టా, సేల్ డీడ్, రిజిస్టార్ డీడ్, జీవో-58 కింది పొందిన స్థలం, డాక్యుమెంట్లు, ఆస్తి పన్ను రశీదు, విద్యుత్ బిల్లు, పట్టాదారు పాస్ పుస్తకాలను అప్‌లోడ్ చేస్తారు. ఆహార భద్రత కార్డులు తప్పని సరి.

వీరిని ప్రత్యేకంగా గుర్తిస్తారు

దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్స్, సఫల్ కర్మచారి, ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత విపత్తులు, రోడ్డు విస్తరణ బాధితులు, భూమిలేని వ్యవసాయ కార్మికులను ప్రత్యేకంగా గుర్తిస్తారు.

క్రైం కార్నర్

వేర్వేరు చోట్ల గుర్తుతెలియని ఇద్దరి మృతదేహాలు లభ్యం

మూడుచింతలపల్లి, డిసెంబరు 8, (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట్, మేడ్చల్ ఓఆర్ఆర్ పరిధిలో గుర్తుతెలియని ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శామీర్‌పేట్ మండలం పొన్నాల్ గ్రామపరిధిలోని సైమన్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వద్ద వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడిఉండడాన్ని గుర్తించిన స్థానికులు 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వయస్సు 45 సంవత్సరాలు మెరున్‌షర్ట్, నీలం రంగు పాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఎవరైనా మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే శామీర్‌పేట్ పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా మేడ్చల్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 6 వద్ద ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కాగా వాహనం ఢీకొనటంతో మృతిచెంది ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బషీరాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన బషీరాబాద్ మండలం కొర్విచెడ్‌ఘని ఫంక్షన్‌హాల్ వద్ద రోడ్డుపై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బషీరాబాద్‌కు చెందిన కునల్‌సింగ్(38) సాయంత్రం ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. ఈక్రమంలో బషీరాబాద్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోని కొర్విచెడ్‌ఘని గ్రామం వద్ద గల ఫంక్షన్‌హాల్ సమీపంలో రోడ్డుపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన బాధితుడిని గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని కొన ఊపిరితో కొట్టుమిట్టడుతున్న కునల్‌సింగ్‌ను ఆస్పత్రికి తరలించేలోపు మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న బషీరాబాద్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మృతదేహాన్ని తాండూరు జిల్లా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు.

బైక్ ఢీకొని వ్యక్తి..

కొత్తూర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొడిచర్ల తండా సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలకృష్ణ(26) అనే వ్యక్తి మృతిచెందాడని ఎస్సై మురళి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో నివాసముంటున్న బాలకృష్ణ, ఓ మహిళ, మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై మహేశ్వరం వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ముగ్గురితో పాటు, కారు నడుపుతున్న వ్యక్తి గాయపడ్డారని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ తీవ్రంగా గాయపడ్డ ముగ్గురిని 108 అంబులెన్స్‌లో శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బాలకృష్ణ మృతి చెందాడని తెలిపారు. కాగా, ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

దళిత మహిళలకు పాదపూజ



దళిత మహిళలకు పాదపూజ చేస్తున్న స్వామీజీ

తాండూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తులసీ గార్డెన్‌లో జరిగిన తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మానికేశ మహాస్థానం పీఠాధిపతి శ్రీశంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మంది మహిళలకు శంకర్ స్వామీజీ పాద పూజ చేశారు. అనంతరం వారికి వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ భాగయ్య, శ్రీమాన్ దేవ్ జీ, రావత్, నందగిరి స్వామీజీ, సంఘపరివార కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

విరాళాలిచ్చేందుకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న కూర వెంకటయ్య

దౌల్తాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు విరాళాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న విగ్రహ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు తీర్మానం చేశారు. విగ్రహాన్ని మాటూర్ హన్మంతు ఇప్పిస్తానని హామీఇచ్చారు. విగ్రహ ఏర్పాటుకు ముదిరాజ్ సోదరులు విరాళాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు తోక ఆశప్ప, తాలూకా అధ్యక్షుడు నర్సింహులు, బాల్‌రాజ్, జగతి అశోక్, కూర వెంకటయ్య, కుంద్రు నర్సింహులు, సతీశ్, బాల్‌రాజ్, సంతోష్, మహిపాల్, నరేశ్, భీంశప్ప, హన్మంతు, పాండు, వెంకటయ్య, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

తలకొండపల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాంపూర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి వార్షికబ్రహ్మోత్సవాలు ఈనెల 12నుంచి 17వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ జిల్లెలపవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని రాంపూర్‌లోని దేవాలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించి కరపత్రాలు, వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాకి అ మృ త, ఆలయ కమిటీ డైరెక్టర్లు స్వామిగౌడ్, జంగ య్య, ఆలయ ప్రధాన అర్చకులు నర్సింహచారి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదనాచారి, మల్లేష్, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో విద్య, వైద్యానికి పెద్దపీట



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల వేడుకల్లో భాగంగా మండలంలోని కందనెల్లి, ఖానాపూర్, రేగొండి, రుక్మాపూర్, కొండాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో కాంగ్రెస్‌ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించారు. మంబాపూర్ గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింహహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మాజీ వైస్ఎంపీపీ మధులత, మండల అధ్యక్షుడు గోపాల్, నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, రాదాకృష్ణారెడ్డి, మైపస్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

యాలాల: వివిధ కారణాలతో ఆస్పత్రి పాలైన ప్రతీఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం యాలాల మండలం గోరేపల్లిలో జానర్దన్‌రెడ్డి, గడ్డమీద రాములు, మొగులయ్య కుటుంబసభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, గోరెపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ నిరసన



ఆమనగల్లులో ర్యాలీని ప్రారంభిస్తున్న కండె హరి ప్రసాద్

ఆమనగల్లు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలను నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీజేపీ నాయకులు పెద్దఎత్తున నిరసన తెలిపి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలను వంచనకు గురిచేసిన కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ గోరటి నర్సింహ, పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ బీజేపీ కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. బీజేపీ, మోదీ, నడ్డా, ఆచారికి అనుకూలంగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్ప.. చేసిందేమీ లేదన్నారు. అనంతరం కల్వకుర్తిలో నిర్వహించిన బైక్ ర్యాలీ, సభకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కేకే శ్రీను, యాదగిరి, లక్ష్మణ్, నరేందర్, గిరియాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, కృష్ణయాదవ్, దండు శ్రీను, రాందాస్‌నాయక్, మన్యనాయక్ పాల్గొన్నారు.

మార్కెట్ ప్రధాన రోడ్డు మురికిమయం



మేడ్చల్ మార్కెట్ ప్రధాన రోడ్డుపై మురుగు

మేడ్చల్ టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పాత జాతీయ రహదారి మార్కెట్ ప్రధాన రోడ్డులో ఆదివారం డ్రైనేజీ మ్యాన్‌హోల్ జామ్ కావటంతో మురికి నీరు మార్కెట్ పరిసరాల్లో ప్రవహించింది. దీంతో వీధులు మురికిమయం అయ్యాయి. ఆదివారం కావడంతో మేడ్చల్ మార్కెట్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. మార్కెట్‌లోని ఆర్ఆర్ షాపింగ్‌మాల్ పరిసరాల్లో కనీసం నిలబడటానికి సైతం వీలు లేకుండాపోయింది. ప్రధానంగా చిరు వ్యాపారులు అనేక ఇబ్బందులు పడాల్సివచ్చింది. రోడ్డు మురికిమయం కావడంతో అటువైపు కొనే వారు రాకపోవటంతో కొందరు దుకాణాలను తీసేశారు.

మురుగుతో విద్యార్థుల పాట్లు



కేజీబీవీ వెనకాల నిలిచిన మురుగు

కులకచర్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల కేజీబీవీ, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహం వెనక నిల్వ ఉన్న మురుగునీటితో వస్తున్న దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసనను భరించలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బీజేపీ సభ్యత్వాన్ని విజయవంతం చేయాలి



పార్టీ సభ్యత్వ రసీదు అందజేస్తున్న జగన్ గౌడ్

మేడ్చల్ టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం అర్నిశలు పాటుపడే వారు, పార్టీ అభిమానులకు క్రియాశీల సభ్యతం కల్పించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్‌గౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ బీజేపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జగన్‌గౌడ్ చేపట్టి పలువురికి సభ్యత్వం చేయించి రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, నాయకులు లవంగ శ్రీకాంత్, మైసరి రాజు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

దోమ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొంపల్లిలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బంటు నర్సింహులు నివాసంలో గురుస్వామి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. అయ్యప్పనామస్మరణతో బొంపల్లి గ్రామం మారుమోగింది. పడిపూజలో వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ నిర్మాణానికి విరాళం

షాద్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. ఈమేరకు ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మిత్రుడు, శ్రీసూర్య డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సూరి తన తండ్రి కీర్తిశేషులు కంచి వెంకటసుబ్బయ్య పేరిట రూ.20లక్షలను కళాశాల అభివృద్ధి కమిటీ పేరిట, షాద్‌నగర్ హయ్యర్ ఎడ్యుకేషన్ డెవలఎమెంట్ సొసైటీ పేరిట ఆర్టీజీఎస్ ద్వారా డబ్బులను బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు ఈ సందర్భంగా మీడియాకు వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాచవానిసింగారం, దివ్యానగర్ అభివృద్ధికి, మౌలికసదుపాయాల కల్పనకు నూతన కమిటీ కృషిచేయాలని దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి తెలిపారు. దివ్యానగర్‌లో ఆదివారం జరిగిన దివ్యానగర్ ప్లాట్‌ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ.. తాను 26 ఏళ్లుగా దివ్యానగర్ అభివృద్ధికి నిరంతరం కృషిచేసినట్లు గుర్తుచేశారు. అలాగే నూతన కమిటీ సైతం అందుబాటులో ఉండి కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని కోరారు. దివ్యానగర్ భద్రత విషయంలోనైనా, మౌళికసదుపాయాలు కల్పనకు ముందుండాలని సూచించారు. దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.సంపత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఏసురత్నం, సంయుక్త కార్యదర్శిగా రాంచంద్రారెడ్డి, కోశాధికారిగా నర్సయ్య, సభ్యులుగా సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ ఓనర్స్ పాల్గొన్నారు.

మాజీ ఎండీ, ప్రస్తుత చైర్మన్ నిర్లక్ష్యంతోనే రుణమాఫీ కాలేదు



ధర్మారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘం మాజీ ఎండీ కరుణాకర్, ప్రస్తుత చైర్మన్ రామిరెడ్డి నిర్లక్ష్యం వల్లే రైతులకు రుణమాఫీ కాలేదని ఎదులాబాద్ సింగిల్‌విండో డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఆరోపించారు. ఎదులాబాద్‌లోని రైతు సేవాసహకారం సంఘం ఉపకేంద్రం వద్ద ఆదివారం ఆయన మాట్లాడారు. ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘంలో రుణం తీసుకున్న 1230 మంది రైతుల డేటాను సకాలంలో జిల్లా కార్యాలయానికి పంపకపోవడం వల్లే ఘట్‌కేసర్ మండల రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఆఫ్‌లైన్‌లో ఉన్న రైతుల డాటాను ఆన్‌లైన్ చేయడం వల్లే రుణమాఫీ ఆలస్యం అవుతుందనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అన్నిసంఘాలకు సగానికి పైగా రుణమాఫీ జరిగినప్పుడు ఇక్కడ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. రుణమాఫీ రాక చాలామంది అన్నదాతలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు అప్పులు తెచ్చుకొని సాగుచేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. మండల రైతులకు ఏ చిన్న కష్టం వచ్చినా రైతుసేవా సహకార సంఘాన్ని ఆశ్రయించి బంగారం కాని పట్టాదారు పాసుపుస్తకాలు తనఖా పెట్టి డబ్బులు తీసుకొని అవసరాలు తీర్చుకుంటారని గుర్తుచేశారు. అలాంటి రైతు సంఘంలోని రైతులకే ఒక్క రూపాయి కూడా రుణమాఫీ రాలేదని వాపోయారు. తాకట్టు పెట్టి రైతులకు రుణమాఫీ రాకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ ఎండీని సస్పెండ్ చేయాలన్నారు. ప్రస్తుత చైర్మన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మండల సాధనకు కొనసాగుతున్న దీక్షలు

తలకొండపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. మండల కేంద్రం ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని వారు తెలిపారు. మండలంలోని గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలనికోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహర దీక్షలు ఆదివారం 38వ రోజుకు చేరాయి. దీక్షల్లో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పొలానికి బాట ఇప్పించండి

యాచారం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బాండెడ్ లేబర్‌కు గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన వ్యవసాయ పొలానికి వెళ్లడానికి బాట ఇప్పించాలని యాచారం మండలంలోని మొండిగౌరెల్లి రైతులు ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాండెడ్ లేబర్‌లకు ఇచ్చిన పొలానికి వెళ్లాలంటే పట్టా భూములున్న రైతులు బాట ఇవ్వడం లేదని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

మంచాల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని మాదిగ జేఏసీ మండలాధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఇబ్రహీంపట్నంలో తలపెట్టి మాదిగల ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్‌ను ఆదివారం మంచాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సుదీర్ఘపోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఎస్సీవర్గీకరణకు సంబంధించి రాష్ట్రాల పరిధిలో చేపట్టేందుకు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వెంటనే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 10న ఇబ్రహీంపట్నంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారని, మాదిగ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు పల్లాటి యాదయ్య, ఏర్పుల మల్లేష్, పల్లాటి సుధాకర్, కాళ్ల జంగయ్య, శివరాల పాండు, పి.రవికుమార్, ఆకారం కృష్ణ, పల్లాటి శ్రీనివాస్, నాగరాజు, బుగ్గరాములు, గ్యార జగదీష్, బోసుపల్లి ప్రతాప్, రావుల బాబు, రంగన్న, రావుగల్లబాబు, కాళ్ల పాండు, బండమీది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.